వాలీబాల్ స్టేట్ చాంపియన్‌షిప్ షురూ..

- 33 జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరు
- పర్యవేక్షిస్తున్న డీవైఎస్‌వో సునీల్‌రెడ్డి

ఖమ్మం సిటీ, డిసెంబర్ 27 : ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ క్రీడల్లో భాగంగా శుక్రవారం అండర్-18 బాలబాలికల రాష్ట్ర వాలీబాల్ స్టేట్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలకు 33జిల్లాల నుంచి దాదాపు 450 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచే బాలురు 10 జట్లు, బాలికలు 10 జట్లు పాల్గొనడం విశేషం. క్రీడాకారులకు అవసరమైన అన్నిరకాల వసతులను కల్పించగా ఉదయం నుంచి రాత్రి వరకు పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. ఫ్లడ్‌లైట్స్ వెలుగుల్లో క్రీడాకారులు తలపడగా ఖమ్మంజిల్లా వాలీబాల్ అభిమానులు భారీగా తరలివచ్చి పోటీలను తిలకించారు. తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గజ్జెల రమేష్‌బాబు, జనరల్ సెక్రెటరీ ఎన్‌వీ హన్మంతరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవగా, డీవైఎస్‌వో టీ సునీల్‌రెడ్డి, వాలీబాల్ స్టేట్ ఓవరాల్ కన్వీనర్ ఎండీ అక్బర్‌అలీ పర్యవేక్షించారు.

వాలీబాల్ పోటీలకు హాజరైన ఖమ్మం బాలుర జట్టు

వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు హాజరైన క్రీడాకారులు

జీపీ కార్మికులపై కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నర్సింహారావు

జీపీ కార్మికుల దీక్షకు మద్దతు తెలుపుతున్న నాయకులు

రఘునాథపాలెం, డిసెంబర్ 27 : గ్రామ పంచాయతీలో ఉంటూ నిత్యం ప్రజలకు సేవలందించే పంచాయతీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రెండ్రోజుల సమ్మెలో భాగంగా శుక్రవారం రఘునాథపాలెం మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట దీక్షలో పాల్గొన్నారు. దీనికి ఏఐటీయూసీ మద్దతు తెలిపింది. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలను చెల్లించకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు పిట్టల మల్లయ్య, జీ రాందాస్, నారాయణ, మంగీలాల్, రాజగోపాల్, రాము, మధు, ఉపేందర్, ప్రవీణ్, ప్రభాకర్, శ్రీను, కళావతి, రేణుక పాల్గొన్నారు.

కూలిన కల్వర్టు.. నిలిచిన ట్రాన్స్‌పోర్టు

అధికలోడు టిప్పర్లు, వాహనాల రాకపోకలే కారణం
చింతకాని-నేరడ మార్గంలో అవస్థలు పడుతున్న జనం

కల్వర్టు కూలిపోవడంతో బంద్ అయిన రాకపోకలు

మధిర (చింతకాని), డిసెంబర్ 27 : నిత్యం రద్దీగా ఉండే చింతకాని - నేరడ మార్గంలో శుక్రవారం ఒక్కసారిగా రాకపోకలు బంద్ కావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొణిజర్ల, చింతకాని మండలాల కేంద్రాలను, ఆయా మండలాల్లో వివిధ గ్రామాలను అనుసంధానం చేస్తున్న ఈ మార్గం ఎంతో ప్రధానమైనది. చింతకాని, నేరడ గ్రామాల మధ్యలో గతంలో ఈ రహదారిపై అధికారులు గతంలో ఓ కల్వర్టును నిర్మించారు. అయితే గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం మట్టిని తరలిస్తున్న వాహనాలు అధిక లోడుతో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుండంతో ఆ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇదే క్రమంలో దెబ్బతిని ఉన్న ఈ కల్వర్టు తాజాగా ఆ అధిక లోడు కారణంగా కుప్పకూలింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా చింతకాని, కొణిజర్ల మండలాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

నేత్రదానం

వేంసూరు, డిసెంబర్ 27: మండలంలోని కల్లూరుగూడెం గ్రామంలో రేషన్ డీలర్ పులగం కేశవరెడ్డి మాతృమూర్తి పులగం సత్యవతి(75) గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. తన నేత్రాలను దానం చేయాలని కుటుంబసభ్యులకు చెప్పడంతో శనివారం ఖమ్మం నేత్రనిధికి సత్తుపల్లి లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కళ్లను దానం చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Kothagudem Branch Rep. by its Branch Manager it is stated that **Cherukupalli Surya Kiran,** s/o late Satyanarayana, 46 years, H.No.11-1-70, Srinagar Colony, Palvoncha town and Mandal, Bhadradri Kothagudem District, is creating mortgage against his property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 10 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

SHEDULE OF THE PROPERTY

RCC Building bearing H.No.5-72 with a plinth area of 465 Sq.feet and ACC rooted nouse with a plinth are of 600 Sq.feet in the House site of an extent of 200 Sq.yards or 167.22 Sq.Meters from and out of 686 Sq.yards situated at Garikapadu village, Wyra Mandal, Khammam District, SRO limits of Wyra bounded by: **EAST :** Own way and place of Cherukupalli Sri Rajani, **WEST :** Place of Cherukupalli Ravi Kumar **NORTH:** House of Poodi Ravi Sudha **SOUTH:** Own way and place of Cherukupalli Bhanu Prakasa Rao

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt.:28.12.2024

నేటి నుంచి ఏఎంసీకి సెలవులు

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 27 : ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు శనివారం నుంచి మూడు రోజులపాటు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. శని, ఆదివారం వారాంతపు సెలవులు కాగా.. సోమవారం అమావాస్య కావడంతో సెలువు ఉంటుందని పేర్కొంది. తిరిగి మంగళవారం నుంచి మార్కెట్‌లో యథావిధిగా క్రయవిక్రయాలు కొనసాగుతాయని, ఈ విషయాన్ని రైతులు గ్రహించి సహకరించాలని మార్కెట్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112
NT-337306

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మాజీ సర్పంచులకు బిల్లులు వెంటనే చెల్లించాలి

గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచులు

పెనుబల్లి, డిసెంబర్ 27: తాజా మాజీ సర్పంచ్‌లకు బిల్లులను ప్రభుత్వం వెంటనే అందించాలంటూ తాజా మాజీ సర్పంచ్‌లు వీఎం.బంజర రింగ్ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి గత ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, దీనిలో సర్పంచ్‌లు కీలక బాధ్యత వహించారన్నారు. అభివృద్ధిలో భాగస్వాములైన సర్పంచ్‌ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు భూక్యా పంతులి, తేజావత్ తావునాయక్, దొడ్డపునేని రవి, ఆళ్ల అప్పారావు, తడికమళ్ల శేఖర్, సీత, మామిడి మైసయ్య, రాయపుడి మల్లయ్య, గోదా చెన్నారావు, కోఆప్షన్ మాజీసభ్యులు ఎస్‌కే గౌస్, కోమటి ప్రసాద్ పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కారేపల్లి, డిసెంబర్ 27: ఎన్నికల హామీలో ఇచ్చిన విధంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం కల్పించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కుందనపల్లి నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు సమ్మె చేపట్టారు. కొన్ని నెలలుగా వేతనాలు లేక కార్మికుల కుటుంబాలు గడలేని దీన స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీపీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ హుస్సేన్, నాగేశ్వరరావు, కొమరయ్య, శ్రీను, మురళి, చైతన్య, నాగేష్, రాంబాబు, వెంకన్న, ఉమ, మంగమ్మ, కోటేష్, యాదగిరి, ఉపేందర్, హిట్లర్ పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడి మృతి పట్ల నాయకుల నివాళి

సత్యం భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 27: మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు ఉప్పుగండ్ల సత్యం (92) అనారోగ్య కారణంలో శుక్రవారం తన ఇంటివద్ద మరణించాడు. విషయం తెలుసుకున్న పార్టీ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, పార్టీ నేతలు మహ్మద్ మౌలానా, దండి సురేశ్ తదితరులు వచ్చి సత్యం భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ నాయకులు చిన్న వెంకటరెడ్డి, శంకరయ్య, పుచ్చకాయల సుధాకర్, సైదులు, వెంపటి సురేందర్, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు డైనింగ్ ఫర్నీచర్ బహూకరణ

మాట్లాడుతున్న దాతలు

మధిర, డిసెంబర్ 27: మధిర మున్సిపాలిటీ మడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కీర్తిశేషులు శీలం నర్సిరెడ్డి, అరుణ జ్ఞాపకార్థం వారి కుమారుడు శీలం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రత్యూష దంపతులు శుక్రవారం సుమారు రూ.లక్ష విలువైన డైనింగ్ ఫర్నీచర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో దాతలు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రత్యూష దంపతులను, శీలం వెంకటరెడ్డిను ఉపాధ్యాయులు సత్కరించారు. అలాగే, పాఠశాలకు మినరల్ వాటర్ సౌకర్యాన్ని కల్పించాలని కోరగా చంద్రశేఖర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. పాఠశాల బాధ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

నక్కలగరుబులో పశువైద్య శిబిరం

శిబిరంలో పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న పశువైద్యులు

మధిర రూరల్, డిసెంబర్ 27: మండలంలోని నక్కలగరుబు గ్రామంలో పశువైద్య శాఖ అధికారులు శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భ నిర్ధారణ సహా అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. పశు యజమానులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమకుమారి, గోపాలమిత్ర వెంకటేశ్వరరావు, సూపర్‌వైజర్ కిరణ్, పాడి రైతులు పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 27: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం, నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

రామయ్యను దర్శించుకున్న బీహార్ అడీషనల్ చీఫ్ సెక్రటరీ

భద్రాచలం, డిసెంబర్ 27: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని బీహార్ అడిషనల్ చీఫ్ సెక్రటరీ (ఐఏఎస్) ఎన్.విజయలక్ష్మి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద, గర్భగుడిలో స్వామివారికి పూజలు చేయగా అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

గోవిందరావుకు గానకోకిల పురస్కారం

గానకోకిల పురస్కారం అందుకుంటున్న గోవిందరావు

ఖమ్మం, డిసెంబర్ 27 : ఖమ్మంజిల్లాకు చెందిన సీనియర్ జానపద కళాకారుడు కవి, రచయిత మోదుగు గోవిందరావుకు గానకోకిల పురస్కారం లభించింది. శుక్రవారం హుస్నాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గోవిందరావు చురుగ్గా పాల్గొన్నాడు. గోవిందరావును జిల్లాకు చెందిన పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు.

డ్రైన్‌ను పూడ్చిన వ్యక్తికి జరిమానా

సైడ్ డ్రైన్‌ను పూడ్చిన వ్యక్తికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఖమ్మం, డిసెంబర్ 27 : ఖమ్మం నగరంలోని 29వ డివిజన్ ప్రకాష్‌నగర్ మెయిన్ రోడ్‌లో గల సైడ్‌డ్రైన్‌ను పూడ్చి ప్లాట్ శుభ్రం చేస్తున్న యజమానికి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శుక్రవారం రూ.5 వేలు జరిమానా విధించారు. పరుచూరి గోడౌన్ సమీపంలో జే.వెంకటేశ్వర్లు అనే వ్యక్తి డ్రైన్‌ను పూడ్చడంతో స్థానిక శానిటరీ జవాన్ సమాచారంతో సూపర్‌వైజర్ సాంబయ్య అక్కడికి వెళ్లి జరిమానా విధించారు. కార్యక్రమంలో జవాన్లు వెంకటేశ్వర్లు, సీహెచ్ నాగేశ్వరరావు, జి.రమేష్ పాల్గొన్నారు.

జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో రెజోనెన్స్ విద్యార్థుల ప్రదర్శన

విద్యార్థులను అభినందిస్తున్న దత్తాత్రేయ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 27 : ఖమ్మం నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు హర్యానాలో జరుగుతున్న జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రాజెక్టును ప్రదర్శించినట్లు పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు శుక్రవారం తెలిపారు. 51వ జాతీయ సైన్స్‌ఫెయిర్‌లో 'బేబి మానిటరింగ్ సిస్టం'ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సందర్శించారు. రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు శ్రీవల్లి, గాయత్రి, గైడ్ టీచర్స్ హరికృష్ణ, జ్యోత్స్నలను అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

రఘునాథపాలెం, డిసెంబర్ 27 : ముదిరాజ్ సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఖమ్మం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. సంఘం వ్యవస్థాపకుడు కాశబోయిన అనంతరాములు, పతానపు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. మారబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిట్టల నాగేశ్వరరావు, వెంకటనర్సయ్య, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, కార్పొరేటర్ శ్రీనివాస్, తిరుపతిరావు పాల్గొన్నారు.

మహోన్నతుడు మన్మోహన్ సింగ్

మాజీ ప్రధానికి నివాళి అర్పించిన ప్రజాప్రతినిధులు, నేతలు

సత్తుపల్లిలో మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మహోన్నత వ్యక్తి అని వక్తలు కీర్తించారు. తీవ్రమైన ఆర్థిక సంక్షోభం సమయంలోనూ దేశ ఆర్థిక మూలాలు చెక్కు చెదరకుండా కాపాడిన గొప్ప ఆర్థికవేత్త అని కొనియాడారు. అంతటి మహోన్నతుడి మరణం దేశానికి తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం పట్ల జిల్లాలోని వివిధ పార్టీలు నేతలు, సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం వేర్వేరు కార్యక్రమాల్లో సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో మన్మోహన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

– నమస్తే నెట్‌వర్క్

ప్రేమ పేరుతో వంచించాడని యువతి ఆందోళన

ప్రియుడి ఇంటి ముందు కూర్చున్న యువతి

కొణిజర్ల, డిసెంబర్ 27: ప్రేమ పేరుతో వంచించి సహజీవనం చేసి మరో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపిస్తూ ఓ యువతి ప్రియుడి ఇంటి ఎదుట ఆందోళనకు దిగిన ఘటన మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. నల్గొండ జిల్లా పెద్దఅడిసర్లపల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన అనిత సింగరాయపాలెం గ్రామానికి చెందిన ఏ.సుధీర్ హైదరాబాద్‌లో పరిచమయ్యాడు. పరిచయం కాస్తా ప్రేమగా మారి 5 నెలల పాటు సహజీవనం చేశాడని, అనంతరం అమెరికా వెళ్లి వచ్చిన సుధీర్ తనను పట్టించుకోకుండా ఫోన్ చేస్తే నెంబర్‌ను బ్లాక్ లిస్ట్‌లో పెట్టి మరో పెళ్లికి సిద్ధమయ్యాడని యువతి ఆరోపించింది. రెండు నెలలుగా ఈ విషయమై వారి కుటుంబసభ్యులను సంప్రదించినప్పటికీ పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహిస్తామని తప్పించుకుంటున్నారని, తనకు న్యాయం చేయాలని కోరింది. కాగా యువతి అక్కడ చేరుకోగా కుటుంబసభ్యులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. తనకు న్యాయం జరిగే వరకు ఇక్కడే బైఠాయిస్తానని యువతి పేర్కొంది. పోలీసులు, స్థానికులు తనకు న్యాయం చేయాలని వేడుకుంటుంది.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు మృతి

కారేపల్లి, డిసెంబర్ 27: ఎదురెదురుగా వెళ్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉసిరికాయలపల్లికి చెందిన ఎల్లావుల మల్లయ్య(40)తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ వాహనంపై ఇల్లెందు వెళ్తున్నారు. లక్ష్మణ్ అనే వ్యక్తి ఇల్లెందు నుంచి కారేపల్లి మరో ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈక్రమంలో సోలార్ పవర్‌ప్లాంట్ సమీపంలోని మూలమలుపు వద్ద రెండు వాహనాలు ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందగా మారుతి వెంకటేశ్‌తో పాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను ఇల్లెందు ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. వెంకటేశ్ పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి ఖమ్మం ప్రధాన ఆసుపత్రికి తీసుకు వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై ఎన్.రాజారాం ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు.

పేద విద్యార్థులకు దుప్పట్లు అందజేత


దుప్పట్లు పంపిణీ చేస్తున్న మానస

వైరారూరల్, డిసెంబర్ 27: మండలంలోని పాలడుగు, గొల్లెనపాడు గ్రామాల్లోని జీఎస్ఎస్ డేకేర్ సెంటర్‌లో చదువుకుంటున్న 160 మంది పేద విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి తాడేపల్లి మానస శుక్రవారం దుప్పట్లు, గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని గ్రామానికి, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గుండెపోగు జాన్, సెంటర్ల ఇన్‌చార్జిలు మోదుగు వినోద్‌కుమార్, గంజి రోజమ్మ, సంస్థ ప్రతినిధులు మురళీకృష్ణారెడ్డి, సుందర్‌రావు, టీచర్లు నవీన్‌కుమార్, మహబూబ్‌బీ, మణి, బేబి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల కేసు నమోదు

తిరుమలాయపాలెం, డిసెంబర్ 27: మండలంలోని జింకలగూడెంలో ఓ వివాహిత (40)పై ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని జింకలగూడెనికి చెందిన మహ్మద్ సైదా అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ వివాహిత (40) తన కోరిక తీర్చాలంటూ కొంత కాలంగా వేధిస్తున్నాడు. ఈ విషయమై బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడు సైదాపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కూచిపూడి జగదీశ్ తెలిపారు.

బేతంపూడి దర్గా ఉర్సు ప్రారంభం

టేకులపల్లి, డిసెంబర్ 27: మండలంలోని బేతంపూడి హజరత్ సయ్యద్ జమాలుద్దీన్ బీహారి బాబా ఉర్సు షరీఫ్ శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. కొత్తగూడెం సూపర్ బజార్‌లోని మాలిక్ పాన్ షాప్ నుంచి బేతంపూడి దర్గా వరకు గంధం ర్యాలీ సాగింది. దర్గాలో గంధాన్ని సమర్పించడంతో ఉర్సు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, బోడ బాలునాయక్, భక్తులు పాల్గొన్నారు.